క్లుప్తంగా

ప్రశాంతంగా ఎంజేపీఏపీ ఇంటర్ ప్రవేశ పరీక్షలు



పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

టెక్కలి: డివిజన్ కేంద్రమైన టెక్కలిలో శనివారం నిర్వహించిన ఎంజేపీ ఏపీ ఇంటర్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ఎంజేపీ ఏపీ బాలికల పాఠశాలలో నిర్వహించిన ఈ పరీక్షలకు టెక్కలి, పలాస డివిజన్ల నుంచి సుమారు 257 మంది విద్యార్థులు హాజరయ్యారు. స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ దామోదర్‌రావు చీఫ్‌గా వ్యవహరించారు.

దువ్వాడ సంతాపం



గోపాలరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీకి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు దేవాది శాంతామణి భర్త గోపాలరావు హఠాత్తుగా మృతి చెందారు. దీంతో శనివారం ఆయా కుటుంబాన్ని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అంత్యక్రియల్లో పాల్గొని గోపాలరావు మృతదేహానికి నివాళులర్పించారు. పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు ఉన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట



ఆలయ ప్రతిష్టలో అలరించిన భజన కార్యక్రమం

టెక్కలి: సీతారాంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన అభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో భాగంగా చివరి రోజు ప్రాణప్రతిష్టతో పాటు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక భజనా కార్యక్రమాలు అలరించాయి.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



బత్తుల సోనీని సన్మానిస్తున్న ఎంఈవో శివరాంప్రసాద్ తదితరులు

కంచిలి: ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈవో ఎస్.శివరాంప్రసాద్ అన్నారు. మఠం సరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియెట్ చదివి మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థుల ఇళ్లకు ఎంఈఓతోపాటు మోడల్‌స్కూల్ పిన్సిపాల్ శివప్రసాద్ తదితరులు శనివారం వెళ్లి అభినందించారు. విద్యార్థులను దుశ్శాలువలతో సన్మానించారు. మఠం సరియాపల్లి గ్రామానికి చెందిన పిల్ల కావ్య ఎంపీసీలో 976, బత్తుల సోని 955, గంగాధరపురం గ్రామానికి చెందిన మట్ట ఢిల్లీశ్వరి బైపీసీలో 959 మార్కులు సాధించడంతో వీరిని అభినందించారు. కార్యక్రమంలో మఠంసరియాపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం భాస్కర్ రాకో ఉన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



మాట్లాడుతున్న నాయకులు

కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి అమలు చేసిన సంక్షేమ పథకాలే త్వరలో జరగనున్న ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు అన్నారు. కోటబొమ్మాళిలోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నివర్గాల వారికీ సంక్షేమ పథకాలు చేరువ అయ్యావన్నారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యులు బొడ్డు అప్పన్న, నాయకులు బమ్మిడి గణపతి,పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్, తలగాన గణపతిరావు, కాళ్ల గణపతి, కోతి చిన్నారావు, ఎస్.నారాయణరావు ఉన్నారు.

సంక్షేమానికి పట్టంకట్టండి



పలాస: గోపాలపురంలో మంత్రి అప్పలరాజును దీవిస్తున్న వృద్ధురాలు

- ఎన్నికల ప్రచారంలో మంత్రి సీదిరి అప్పలరాజు

పలాస: పలాస నియోజకవర్గరంలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మరోసారి ప్రజలు పట్టం కట్టాలని రాష్ట్ర మంత్రి, పలాస నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు కోరారు. పలాస మండలం గోపాలపురం, గరుడఖండి, కిస్టుపురం, జగదేవుపురం, లక్ష్మీపురం, బ్రాహ్మణతర్లా, బంటుకొత్తూరు, నారాయణపురం, కేశపురం తదితర గ్రామాల్లో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా గోపాలపురంలో గ్రామదేవత ఆలయానికి వెళ్లి ఆశీస్సులు పొందారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలను కలిసి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మంగళవాయిద్యాల మధ్య హారతులు పట్టి మంత్రి నుదుటన తిలకం దిద్దారు. వారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కమిటీ నాయకులు పైల చిట్టిబాబు, ఉంగ సాయికృష్ణ, మచ్చ ధనరాజు, హనుమంతు వెంకటరావు, దువ్వాడ రవి, ఎం.ఎస్.మూర్తి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంతబొమ్మాళి ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్ తదిరులు

జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం:దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని టెక్కలి నియోజకవర్గ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. కాపు గోదావలస, చిన్నతుంగాం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. తమ గ్రామానికి వచ్చిన ఆత్మీయ నేతకు గ్రామ ప్రజలు జేజేలు పలికారు. ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ కెళ్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ అంగ లక్ష్మి, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు వాడరేవు జగది, మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్, నాయకులు అంగ జనార్దన్, అంగ మల్లేశు, తంగి బాబూరావు, వాడరేవు సింహాచలం, కర్రి అరుణ, ఎస్.రామిరెడ్డి, ఎం.అప్పారావు, నక్క భీమారావు, పి.రామకృష్ణ, ఎం.నాగభూషణరావు, పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్.రామిరెడ్డి, బి.మోహన్‌రెడ్డి ఉన్నారు.



కవిటి: నెలవంకలో ప్రచారం చేస్తున్న పిరియా విజయ తదితరులు

వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం: పిరియా విజయ

కవిటి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్ఛాపురం అసెంబ్లీస్థానం నుంచి బరిలో ఉన్న తనకు, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌కు అత్యధిక మెజారిటీతో గెలిపించి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దామని పిరియా విజయ పిలుపునిచ్చారు. నెలవంక హేబిటేషన్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలతో జనరంజకమైన పాలన గత ఐదేళ్లలో అందించారన్నారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో 'ఫ్యాన్' గుర్తుపై రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, నాయకులు దేవరాజ్‌సాహూ, బెందాళం జయప్రకాష్, పి.నీలాచలం, వై.నీలయ్య, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు గౌతమి, దూదమ్మ, దువ్వు కృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి ఉన్నారు.

కంచిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతో అన్నివర్గాలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాయని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి అన్నారు. గోకర్ణపురం పంచాయతీ పరిధిలో గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యారడి ఆనందరావు, ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు, మండలంలో వివిధ పంచాయతీల నుంచి విచ్చేసిన నేతలంతా ప్రచారంలో పాల్గొన్నారు.

ఉద్దాన ప్రాంతంలో మంత్రి సీదిరి ప్రచారం

కాశీబుగ్గ: మందస మండలం ఉద్దాన ప్రాంతంలో పలాస నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. మందస మండలం పరిధిలో ఉన్నటువంటి బహాడపల్లి, సరియాపల్లి, నల్లబొడ్లూరు, , పల్లిబహాడపల్లి, సరియాపల్లి గ్రామాల్లో ప్రచారం చేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున సూర్యం, జిల్లా గొర్రెల సంఘం అధ్యక్షులు రాపాక చిన్నారావు, నాయకులు అందాల శేషగిరి, రాపాక శేషగిరి ఉన్నారు.

సోంపేట: త్వరలో జరగనున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పిరియా విజయ ఓటర్లను కోరారు. బుసాబద్ర పంచాయతీలో ఎంపీపీ నిమ్మన దాస్‌తో ప్రచారాన్ని చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చి చరిత్ర సృష్టించారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మరోసారి జగన్‌ను గెలిపించాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ అధ్యక్షుడు బుద్దాన శ్రీకృష్ణ, కోఆప్షన్ సభ్యులు వినోద్‌కుమార్ పండా, సర్పంచ్ బతకల విశ్వనాథం, పార్టీ నాయకులు కోట్ని శ్రీనివాసరావు, మద్దు సిసింద్రీ ఉన్నారు.



కంచిలి: గోకర్ణపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మండల వైఎస్సార్ నాయకులు



కంచిలి: గోకర్ణపురంలో ప్రచార జోష్



కాశీబుగ్గ: బహాడపల్లి ప్రచారంలో డాక్టర్ సీదిరి అప్పలరాజు



సోంపేట: బుసాబద్రలో ఫ్యాన్ గుర్తు చూపించి ఓటును అభ్యర్థిస్తున్న పిరియా విజయ

ఓటే వజ్రాయుధం



వజ్రపుకొత్తూరు రూరల్: అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది



ఇచ్ఛాపురం: సంతకం చేస్తున్న ఆర్వో సుదర్శన్‌దొర

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధమని.. ప్రతిఒక్కరూ విలువైన ఓటును వినియోగించుకోవాలని తహసీల్దార్ ఎం .సురేష్ అన్నారు. వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రమైన వజ్రపుకొత్తూరులో శనివారం రెవెన్యూ సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటర్లలో చైతన్యం కల్పించేందుకు వీలుగా వారి నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. అర్హత కలిగిన ప్రతీ పౌరుడు ఓటు హక్కును పొంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయకులు ఇచ్చే ఎలాంటి తాయిలాలకు తలొగ్గకుండా నిర్భయంగా ఓటు వేసి సమర్థులైన నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వాయిలపల్లి గిరిరాజ్, వీఆర్వోలు ఉన్నారు.

ఇచ్ఛాపురం: ప్రతీ పౌరుడు విధిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ ఆర్వో సుదర్శన్‌దొర అన్నారు. పట్టణంలోని బస్టాండ్ కూడలిలో ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు సిగ్నేచర్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ సిగ్నేచర్ క్యాంపెయిన్ కార్యక్రమంలో సంతకాలు చేశారు. అనంతరం ఓటర్లతో కూడా సంతాకాలు చేయించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, ఎలక్షన్ డీటీ శ్రీహరి, ఆర్ఐ శ్రావణ్‌కుమార్ ఉన్నరు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పాలవలసలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

నందిగాం: మండలంలోని 9, 10 సెక్టార్ల పరిధిలోని ఉన్న పోలింగ్ కేంద్రాలను టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ శనివారం పరిశీలించారు. క్రిష్ణరాయపురం, కణితివూరు, మణిగాం, వేణుగోపాలపురం, వల్లభరాయడుపాడు, దడ్ల రామచంద్రపురం, దేవాడ, నరేంద్రపురం, పాలవలస, నందిగాం, సుభద్రాపురం, బెజ్జిపల్లి గ్రామాల్లో పర్యటించి పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు, మంచినీరు, విద్యుత్‌సౌకర్యం తదితర అంశాలపై ఆరా తీశారు. తహసీల్దార్ వి.పద్మావతి, ఎంపీడీవో శివప్రసాద్, ఆర్ఐ కిరణ్ ఉన్నారు.

సీఎం జగన్‌పై దాడి తగదు



ఎన్నికల ప్రచారంలో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్లతో దాడి చేయడం తగదు. దాడి చేసినంత మాత్రాన పిరికితనంతో వైఎస్సార్‌సీపీ క్యాడర్ వెనక్కి తగ్గిపోతుందని అనుకోవడం అవివేకం. ఇటువంటి దాడులు వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేవు. ఆకతాయిలు ఇటువంటి కవ్వింపు చర్యలను మానుకుంటే మంచిది. పోలీసు అధికారులు వెంటనే నిందితులను పట్టుకొని వారిపై చర్యలు తీసుకోవాలి.

– బోర పుష్ప, ఎంపీపీ,ఇచ్ఛాపురం మండలం

ముమ్మాటికీ ప్రతిపక్షాల పనే



ముఖ్యమంత్రి జగన్‌పై రాయితో దాడి చేయడం హేయమైన చర్య. ఇది ముమ్మాటికీ ప్రతిపక్షాల పనే. ప్రస్తుతం అన్ని సర్వేలు వైఎస్సార్‌సీపీదే విజయం అంటూ చెబుతుండటంతో ప్రతిపక్ష నాయకులకు నిద్ర పట్టడం లేదు. ఇటువంటి దాడులకు వైఎస్సార్‌సీపీ బెదిరిపోయే ప్రసక్తే లేదు. రెట్టింపు ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేస్తాం. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి.

– నల్ల దేవరాజు, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి, ఇచ్ఛాపురం మండలం

టీడీపీ మద్దతుదారుల కుట్ర



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బస్సుయాత్రకు వస్తున్న స్పందన చూసి టీడీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారు. జగన్‌పై రాళ్ల దాడి వెనుక టీడీపీ మద్దతుదారుల కుట్ర ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులు హేయమైనవి. దాడి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి.

–డాక్టర్ నిమ్మన దాస్, ఎంపీపీ, సోంపేట

చంద్రబాబు బాధ్యత వహించాలి



అత్యంత ప్రజాదారణ కలిగిన నేత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. దీనిని సహించలేదని టీడీపీ కుట్రదారులే అతనిపై దాడికి తెగబడ్డారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ బాధ్యత వహించాలి. రెచ్చగొట్టే ప్రసంగాలు, ఎన్ని కేసులు ఉంటే అంత ప్రాధాన్యత ఇస్తామంటూ లోకేష్ ఎర్రబుక్ చూపించి అల్లరి మూకలను రెచ్చగొడుతున్నారు.

– పొలిన శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, పూండి–గోవిందపురం

శబ్ద కాలుష్యానికి పాల్పడేవారిపై చర్యలు

- సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు



సీజ్ చేసిన సైలెన్సర్లను చూపిస్తున్న సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు

ఇచ్ఛాపురం: ద్విచక్ర వాహనాలకు సంబంధిత కంపెనీలు కేటాయించిన సైలెన్సర్లను తొలగించి వాటిస్థానంలో కొత్తవి అమర్చి శబ్ద కాలుష్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు అన్నారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో శనివారం మాట్లాడారు. ఇచ్ఛాపురం సర్కిల్ పరిధిలోని ఇచ్ఛాపురం, కవిటి పోలీస్‌స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపి పట్టుబడితే సంబంధిత వాహన యజమానులపై కేసులు నమోదుచేసి బైక్‌ని సీజ్ చేస్తామన్నారు. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో సైలెన్సర్లు మార్చి సౌండ్ పొల్యూషన్‌కి పాల్పడినట్లు గుర్తించిన 15 ద్విచక్ర వాహనాలకు జరిమానా విధించడంతో పాటు సైలెన్సర్లను సీజ్ చేసినట్లు వివరించారు. అలాగే శుభకార్యాలకు డిజే సౌండ్ సిస్టమ్ వంటివి ఏర్పాటు చేయాలంటే ముందుగా డీఎస్పీ అనుమతులుండాలని అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు వివిధ షాపు యజమానులు సరుకులు లోడింగ్ అన్‌లోడింగ్ కోసం భారీ వాహనాలైన లారీలకు ఉదయం ఎనిమిగి గంటల లోపు, రాత్రి ఎనిమిది గంటలు దాటిన తరువాత పట్టణంలోకి ప్రవేశానికి అనుమతి ఉంటుందన్నారు. పట్టణ ఎస్ఐ వి.సత్యన్నారాయణ ఉన్నారు.

నేడు మాకన్నపల్లిలో ఉచిత వైద్యశిబిరం

పలాస: మాకన్నపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తారు. యూవీవీ ఆధ్వర్యంలో కాశీబుగ్గ సాయిరాజ్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ డి.లక్ష్మీప్రసన్న నేతృత్వంలో వైద్య సిబ్బంది పాల్గొని రక్తపరీక్షలు చేపడతారని యూవీవీ ప్రతినిధి బి.ఓంకార్ ఒక ప్రకటనలో తెలిపారు.

23న ఉచిత నేత్ర వైద్య శిబిరం

కాశీబుగ్గ: కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23వ తేదీన పలాసలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు పలాస శ్రీసత్యసాయి మందిరం ప్రతినిధులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానికులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు పలాస మున్సిపాలిటీలో మంత్రి ప్రచారం

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదివారం ఉదయం నుంచి మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేయనున్నారు. కార్యక్రమ వివరాలను మంత్రి క్యాంప్ కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. 24, 31, 1, 2 వార్డుల్లో మంత్రి ప్రచారం చేస్తారు.

నేడు మామిడిపల్లిలో న్యూడెమోక్రసీ సభ

పలాస: మామిడిపల్లిలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బహిరంగ సభను ఆదివారం నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. సిక్కోలు పోరాట యోధుడు పైలా వాసుదేవరావు 14వ వర్ధంతి సందర్భంగా 'నక్సలబరి, శ్రీకాకుళ పోరాటాలు, నేటి సమకాలీనత అనే అంశంపై వివిధ ప్రజా సంఘాల నాయకులు ప్రసంగాలు ఉంటాయన్నారు. సభకు న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనరు వి.సంధ్య, రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.విష్ణు పాల్గొంటారన్నారు.

చిన్నారులు కళారంగంలో రాణించాలి

ఇచ్ఛాపురం రూరల్: చదువుతో పాటు చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. టి.బరంపురం సీతారాముల ఆలయంలో నిర్వహిస్తున్న వసంత నవరాత్రులు కార్యక్రమంలో శనివారం రాత్రి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపు రం పట్టణానికి చెందిన వెంకటేశ్వర డాన్స్ అకాడమీ చిన్నారులు ప్రద ర్శించిన నృత్యాభిన యం ఆహుతుల్ని అలరించింది. ఈ సందర్భంగా ఎంపీపీ బోర పుష్ప నృత్యకారులను సత్కరించారు.

పోలింగ్ బూత్‌లపై దృష్టి సారించాలి

- వైఎస్సార్‌సీపీ టెక్కలి పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి



మాట్లాడుతున్న వెంకటరెడ్డి

టెక్కలి: రాష్ట్రంలో టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయం ఎంతో కీలకమని, ప్రతిపక్ష నాయకుడు అచ్చెన్నాయుడు ఎటువంటి రిగ్గింగ్‌లకు పాల్పడకుండా నాయకులంతా సైనికుల్లా పోలింగ్ బూత్‌లపై దృష్టి సారించాలని నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి సూచించారు. టెక్కలిలో మండల స్థాయిలో ప్రజాప్రతినిధులు, నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి టెక్కలి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధతో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. ఈ అభివృద్ధిని ప్రజలకు వివరించే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించే విధంగా గ్రామ స్థాయిలో విస్తృతంగా ఫ్యాన్ గుర్తుపై ప్రచారం చేయాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్‌కుమార్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ యు.విశ్వనాథం, నాయకులు చింతాడ గణపతి, పి.చంటి, బి.తులసీరావు, ఎన్.సాబతో, బి.రామకృష్ణ, డి.పోలయ్య, జి.తేజ, మురళీరెడ్డి, రాకేష్, జయమోహన్, ఉదయ్, పి.మోహన్‌రావు, లోకేశ్వర్ రెడ్డి, డి.శ్రీను, బి.ధనుంజయ్, ఎస్.సోమేష్, వి.అశోక్, డి.కూర్మారావు, జీవన్, బాలకృష్ణ, చంద్రరావు, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు ఉన్నారు.

వ్యక్తిగత దూషణలు చేస్తే సహించం



మాట్లాడుతున్న మందస నాయకులు

కాశీబుగ్గ: టీడీపీ ఎంపీ అభ్యర్థి కె.రామ్మోహన్‌నాయుడు, పలాస ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీషాలు వ్యక్తిగత దూషణలకు పాల్పడితే సహించమని మందస మండల వైఎస్సార్‌సీపీ నాయకులు హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై వ్యక్తిగతంగా, దుర్భాషలాడుతూ ఇళ్లపై దాడి చేసి గాయపరచడం వంటి చర్యలను ఎంపీపీ డొక్కరి దానయ్య, నాయకులు తప్పుపట్టారు. శనివారం మందసలో విలేకరుల సమావేశంలో నిర్వహించి మాట్లాడారు. ప్రచారంలో పార్టీ విధి విధానాలు, తమను గెలిపిస్తే ఎటువంటి అభివృద్ధి చేస్తామో తెలియజేయాలి తప్పా.. అప్రజాస్వామికంగా, వ్యక్తిగత దాడులకు పాల్పడడం సరైన చర్య కాదన్నారు. మాటతీరు మారకపోతే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. గిరిజనుల మద్దతు మంత్రి సీదిరి అప్పలరాజుకు ఉండడంతో టీడీపీ నాయకులు సహించలేకపోతున్నారన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, పార్టీ జిల్లా కార్యదర్శి దల్లి జానకీరావు, మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున సూర్యారావు, మందస ఎంపీటీసీ సభ్యులు కంచి బెహరా, దువ్వు జగదీష్, పట్టణ అధ్యక్షులు సిందిరి జగన్, గిన్ని తిరుపతిరెడ్డి, లాయరు వై.కృష్ణమోహన్, మద్దిల రామారావు, మట్ట ఆనందరావు, సార దుర్వాసులు, సవర నీలకంఠం, సిరా లోకనాథం, సంతోష ఉన్నారు.

శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి



మాట్లాడుతున్న సీఐ ఈశ్వరరావు

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా శ్రీరామ నవమి ఉత్సవాలు జరుపుకోవాలని కాశీబుగ్గ రూరల్ సీఐ ఈశ్వరరావు అన్నారు. జిల్లాలో అతి పెద్ద మత్స్యకార గ్రామమైన నువ్వలరేవులో ఈ నెల 14 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న శ్రీరామ నవమి మహోత్సవాలు సందర్భంగా గ్రామ దేవత బృందావతి అమ్మవారి ఆలయంలో శనివారం సర్పంచ్, గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, పూజారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్సవ సమయంలో శాంతిభద్రలకు విఘాతం కలగకుండా గ్రామస్తులంతా ఐక్యమత్యంగా ఉత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య పనులు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సమావేశంలో స్థానిక ఎస్సై సీహెచ్ రామారావు, సర్పంచ్ మువ్వల యజ్ఞా, ఉప సర్పంచ్ దేవా, ఎంపీటీసీ సభ్యులు రామక్రిష్ణ, త్రినాథ్, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు నీలాంబర్, పూజారులు బైనపల్లి శంకర్, కైలాస్, మువ్వల గిరిధర్ ఉన్నారు.

సైనికుల్లా పని చేయాలి



మాట్లాడుతున్న వెంకటరెడ్డి

కోటబొమ్మాళి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి శ్రేణులంతా సైనికుల్లా పని చేయాలని మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. కోటబొమ్మాళిలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో టెక్కలి అసెంబ్లీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లయ్య, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు తదితరులున్నారు.

ఘనంగా దత్తాత్రేయ ఆలయ ప్రతిష్టామహోత్సవాలు



స్వామి వారికి పూజలు చేస్తున్న పేరాడ తిలక్, పిరియా సాయిరాజ్

సోంపేట: పలాసపురం గ్రామంలో కొలువై ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయ, విగ్రహ ప్రతిష్టామహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఇచ్ఛాపురం నియోజవర్గ అభ్యర్థి పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపీపీ నిమ్మన దాస్ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్థానిక సర్పంచ్ తడక జోగారావు, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, ఇచ్ఛాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, మాజీ ఎంపీపీ నర్తు చామంతి కూడా స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.